ఆన్‌లైన్‌ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యా విస్తరణ

రాయదుర్గం: ఆన్‌లైన్‌ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యను విస్తరించడానికి కొత్త మల్టీమీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌ ప్రొఫెసర్‌ పద్మశ్రీ సయ్యద్‌ ఐనుల్‌ హసన్‌ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఉర్దూ మాట్లాడే విద్యార్థుల ఇంగ్లిష్‌ కమ్యూనికేషన్‌ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా మదర్సా కనెక్ట్‌ కార్యక్రమాన్ని 'మనూ'-షహీన్‌ గ్రూప్‌ ప్రధాన స్రవంతితో కలిసి గురువారం ఆయన క్యాంపస్‌లోని సీపీడీయూఎంటీ ఆడిటోరియంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న మదర్సాలు ఈ కార్యక్రమంలో చేరాలని కోరారు. అంతర్జాతీయ విద్యకు మార్గాలను తెరవడంలో దాని పాత్రను నొక్కి చెప్పారు.

24న జిన్నారం కోర్టు ప్రారంభోత్సవం



పనులను పరిశీలిస్తున్న శ్రీధర్‌ రెడ్డి, రవీందర్‌

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారంలో నూతనంగా ఏర్పాటుచేసిన కోర్టు భవనాన్ని ఈనెల 24న ప్రారంభించనున్నారు. మాజీ ఎంపీపీ రవీందర్‌గౌడ్‌తో కలసి నర్సాపూర్‌ బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి గురువారం కోర్టు భవనాన్ని పరిశీలించారు. కోర్టు ఆవరణలోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ...గతంలో కోర్టు పనులకు సంగారెడ్డి వరకు వెళ్లాల్సిఉండేదన్నారు. ప్రస్తుతం జిన్నారం సర్కిల్‌ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, హత్నూర, బొల్లారం ప్రాంతాల ప్రజలకు దూరాభారాన్ని తగ్గించేలా న్యాయసేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్‌, శ్రీకాంత్‌ గౌడ్‌, కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

పటాన్‌చెరు టౌన్‌: కార్మికుల కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కాంట్రాక్ట్‌ వర్కర్స్‌ యూనియన్‌ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాణిక్‌ డిమాండ్‌ చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని కార్మికులనుద్దేశించి మాట్లాడారు. వందలాది పరిశ్రమల్లో 1.80 లక్షల మంది కాంట్రాక్ట్‌ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజు, సుధాకర్‌, వెంకటేశ్‌, రోషన్‌ పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డికి ప్రశంసా పత్రం



ఎస్‌ఐకి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ

పటాన్‌చెరు టౌన్‌: పటాన్‌చెరు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డికి ఎస్పీ పరితోష్‌ పంకజ్‌ ప్రశంసా పత్రం అందజేశారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్‌తో కలిసి ఆపరేషన్‌ ముస్కాన్‌లో భాగంగా పటాన్‌చెరు సబ్‌ డివిజన్‌లో 35 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించిన వెంకట్‌రెడ్డిని అభినందించి, ప్రశంసా పత్రం అందజేశారు.

ఇస్నాపూర్‌, ఇంద్రేశంకు కొత్త కమిషనర్లు

పటాన్‌చెరు: నూతనంగా ఏర్పడిన ఇంద్రేశంకు మున్సిపల్‌ కమిషనర్‌గా మధుసూదన్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన బొల్లారం మున్సిపాలిటీ నుంచి బదిలీపై ఇక్కడికి రానున్నారు. ఇస్నాపూర్‌ మున్సిపల్‌ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీహరి బదిలీపై జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్‌ ఆఫీస్‌కు వెళ్లనున్నారు. ఆయన స్థానంలో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టర్‌ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట కిషన్‌ రావు బదిలీపై ఇస్నాపూర్‌ మున్సిపల్‌ కమిషనర్‌ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

సైబర్‌ నేరగాళ్లతో అప్రమత్తం

పటాన్‌చెరు టౌన్‌: బ్యాంకు ఎగ్జిక్యూటివ్‌గా నటిస్తూ, ప్రీమియం సర్వీసులు కలిగిన క్రెడిట్‌ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి సైబర్‌ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలకు తెర తీస్తున్నారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్‌ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డీఓటీ సిమ్‌ వెరిఫికేషన్‌ పేరుతో బాధితులకు నకిలీ బ్యాంక్‌ స్టిక్కర్లు ఉన్న వాటిని పంపించి సైబర్‌ మోసాలకు పాల్పడుతున్నారని సూచించారు. సైబర్‌ క్రైమ్‌ జరిగిన వెంటనే 1930 కాల్‌ చేస్తే నగదు ఫ్రీజ్‌ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

రేపటి తరానికి.. ప్రకృతే ప్రసాదం



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా..
సర్కార్‌ స్కూళ్లలో ఎకో క్లబ్‌లు
భారీగా మొక్కలు నాటుతున్న విద్యార్థులు





బంజారాహిల్స్‌ రోడ్డు నంబర్‌-12లోని ఎన్‌బీటీ నగర్‌ హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న ఎకో క్లబ్‌ విద్యార్థులు

బంజారాహిల్స్‌: కొంతకాలంగా భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పలుచోట్ల మేఘ విస్ఫోటనం(క్లౌడ్‌ బరస్ట్‌)లతో భారీగా ఆస్తి, ప్రాణనష్టం సంభవిస్తోందని నిపుణులు చెబుతున్నారు. అడవుల నరికివేత, విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ వినియోగంతో పర్యావరణం దెబ్బతిని భూతాపం పెరుగుతుండటంతో ఈ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొంటున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను పర్యావరణ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, నేటితరంతోనే రేపటి తరానికి ప్రకృతిని ప్రసాదించవచ్చనే ఉద్దేశ్యంతో సర్కార్‌ బడుల్లో పర్యావరణ క్లబ్‌లను గతంలోనే ఏర్పాటు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 'ఎకో క్లబ్‌ ఫర్‌ మిషన్‌ లైఫ్‌'గా వీటిని ఏర్పాటు చేశారు. విద్యాశాఖ ఖైరతాబాద్‌ జోన్‌ పరిధి కిందికి వచ్చే బంజారాహిల్స్‌, జూబ్లీహిల్స్‌, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్‌, షేక్‌పేట, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్‌, ఎర్రగడ్డ, బోరబండ, వెంగళరావునగర్‌, అమీర్‌పేట డివిజన్ల పరిధిలో 17 ప్రభుత్వ, 2 రెసిడెన్షియల్‌, 4 మైనార్టీ గురుకులాల్లో ఈ ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేశారు. విద్యార్థులతో ఈ క్లబ్‌లు ఏర్పాటు కాగా, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, వాటికి నీళ్లు పోయడం, సంరక్షించడం లక్ష్యంగా ఈ క్లబ్‌లు పనిచేస్తున్నాయి.

క్లబ్‌ల ప్రధాన లక్ష్యం ఇలా..

ఎకో క్లబ్‌లు ప్రధానంగా జీవ వైవిధ్యం, నీరు, శక్తి పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, చెట్ల పెంపకం, వనాలను సృష్టించడం, పచ్చదనం-పరిశుభ్రతను ప్రోత్సహించడం, ప్లాస్టిక్‌ వ్యతిరేక ప్రచారం వంటి కార్యకలాపాలపై దృష్టిసారిస్తాయి. విద్యార్థులకు ఆచరణాత్మక పర్యావరణ నిర్వహణలో అవగాహన కలిగించి అమలు చేయనున్నారు.

ఎలా నమోదు చేసుకోవాలంటే..

ఖైరతాబాద్‌ జోన్‌ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సీనియర్‌ ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలు ఇందులో సభ్యులుగా ఉంటారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ ఎకో క్లబ్స్‌ ఎడ్యుకేషన్‌ గవర్నమెంట్‌ డాట్‌ ఇన్‌లో ఈ నెల 31వ తేదీ నాటికి వివరాలు పొందుపరిచి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి తరగతి నుంచి ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి క్లబ్‌లో భాగస్వాములను చేయాలని, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.

ఈ క్లబ్‌ ద్వారా ఏమి నేర్పిస్తారంటే..

- ప్రపంచ ప్రజా ఉద్యమంగా చేపట్టిన ఏడు ఇతివృత్తాలను ఎకోక్లబ్‌లలో ఈ ఏడాది భాగస్వామ్యం చేశారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తారు.
- శక్తిని ఆదా చేయడం
- నీటిని ఆదా చేయడం.
- సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌ నివారణ.
- స్థిరమైన ఆహార వ్యవస్థ.
- వ్యర్థాలను తగ్గించేందుకు కృషి.
- ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం.
- ఇ-వ్యర్థాలను తగ్గించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దడం.

ప్రకృతి పరిరక్షకులుగా పనిచేయాలి

గతేడాది ఎకో క్లబ్‌లో చాలామంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ ఏడాది కూడా మిగతావారిని భాగస్వామ్యం చేస్తూ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తున్నాం. ప్లాస్టిక్‌ అనర్థాలపై అవగాహన కలిగిస్తున్నాం. ఎకోక్లబ్‌ల ద్వారా పర్యావరణం కోసం పనిచేసే అవకాశం విద్యార్థులకు కల్పించడంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేటి బాలలనే రేపటి ప్రకృతి పరిరక్షకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. విద్యార్థులు ఈ క్లబ్‌లలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో ఈ క్లబ్‌లలో పనిచేస్తున్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

– రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ పాఠశాల, ఎన్‌బీటీనగర్‌.

కాశీవిశ్వేశ్వరుడికి రుద్రాక్షలతో అలంకరణ



రాయదుర్గం: శ్రావణమాస శివరాత్రిని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకుల పర్యవేక్షణలో ఆలయంలోని కాశీవిశ్వేశ్వరస్వామి వారికి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు చేసి రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించారు. అంతేకాకుండా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణేశుడు, అన్నపూర్ణాదేవి, షిర్డీసాయిబాబా, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలను చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాధాకృష్ణయాదవ్‌



గచ్చిబౌలి: బీజేపీ అర్బన్‌ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా శేరిలింగంపల్లికి చెందిన రాధాకృష్ణయాదవ్‌ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని మరింత బలోపేతం చేయడంలో చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. రాజకీయాలకు వచ్చింది అధికారం కోసం కాదని, కేవలం సేవ చేయాలనే సంకల్పంతో వచ్చానని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయాలనే సంకల్పంతో ఉన్నామని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులను ఒక్కతాటిపై ఉండేలా చేస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపించేలా చేస్తామన్నారు.

గణేష్‌ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్‌ శేరిలింగంపల్లి జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ బోర్ఖడే

వెస్ట్‌జోన్‌ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ బోర్ఖడే

గచ్చిబౌలి: గణేష్‌ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్‌ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌ బోర్ఖడే సూచించారు. శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్‌ పరిధిలో గణేష్‌ ఉత్సవ కమిటీ వారితో జోన్‌ పరిధిలోని అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల కోసం ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని, ఎలాంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. వెస్ట్‌జోన్‌ పరిధిలోని మల్కంచెరువు, గోపిచెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం, సాకిచెరువు, గంగారం చెరువు, గౌతమ్‌ బేబీపాండ్‌, కడియంకుంట, దుర్గంచెరువు వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన, అంతర్గత రహదారులను శుభ్రం చేయాలని కోరారు. అన్ని విభాగాల మధ్య ఎలాంటి సమస్యలు రాకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి నిర్వహించాలని సూచించారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు కూడా సిద్ధం చేయాలని, వాటిలో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సూచించారు. పాండ్ల వద్ద విద్యుత్‌ దీపాలు, శానిటేషన్‌ సహా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని చోట్ల ఫాగింగ్‌ చేయాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్‌ఆర్‌ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు, గణేష్‌ ఉత్సవ కమిటీ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్‌: డ్రంకెన్‌ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్‌ సీఐ లాలూ నాయక్‌ కథనం ప్రకారం.. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా ఏడుగురికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరిమానా, మరో ఇద్దరికిరూ. 1500, ఒకిరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్‌ పోలీసులు పేర్కొన్నారు.

సురభి.. వారసుల కోసం..



సాక్షి, సిటీబ్యూరో: ఆర్థికంగా వెనుకబడిన సురభి కళాకారులకు ఓ స్వచ్ఛంద సంస్థ చేయూత అందించింది. నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థ ఎక్స్‌ట్రా మైల్‌ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు నాగమోహన్‌ తెలిపిన ప్రకారం.. శేరిలింగంపల్లి మండలంలోని సురభి కాలనీలో నివసించే సురభి నాటక కళాకారుల పిల్లలకు 60 మందికి సుమారు రూ.15 వేల విలువ గల నోట్‌బుక్స్‌ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి నాటక కళాకారుల తరఫున జయానంద్‌, పూజిత్‌ సాయికుమార్‌ మాట్లాడుతూ ఈ నోట్‌బుక్స్‌ అందించిన ఏకం యూఎస్‌ఏ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ పథకాలు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మహిపాల్‌ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్‌పూర్‌ , పటాన్‌చెరు, రామచంద్రాపురం రెవెన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మందికి రూ.1.80 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టుకుమార్‌ యాదవ్‌, పుష్ప నగేష్‌, జిల్లా పరిషత్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ ప్రభాకర్‌, మాజీ ఎంపీపీ దేవానందం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమం కోసమే 'స్టార్‌ సమ్మాన్‌'

స్టార్‌ ఆస్పత్రుల గ్రూప్‌ జాయింట్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ రమేష్‌ గూడపాటి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్టార్‌ ఆస్పత్రుల గ్రూప్‌ జాయింట్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ రమేష్‌

రాయదుర్గం: వృద్ధుల సంక్షేమం కోసమే 'స్టార్‌ సమ్మాన్‌' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నట్లు స్టార్‌ ఆస్పత్రుల గ్రూప్‌ జాయింట్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ రమేష్‌ గూడపాటి స్పష్టం చేశారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్‌ డిస్ట్రిక్ట్‌ ప్రాంతంలోని స్టార్‌ ఆస్పత్రిలో ప్రపంచ సీనియర్‌ సిటిజన్స్‌ డే పురస్కరించుకొని స్టార్‌ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్టార్‌ సమ్మాన్‌' కార్యక్రమాన్ని ఆయన సీనియర్‌ సిటిజన్స్‌ చేతులమీదుగా గురువారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వృద్ధులను గౌరవించడం కేవలం సంప్రదాయం మాత్రమే కాదని, అది మన కర్తవ్యమని పేర్కొన్నారు. స్టార్‌ సమ్మాన్‌తో వృద్ధుల్లో ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవడం, సమయానికి సరైన చికిత్స అందించడం, ప్రత్యేక రాయితీల ద్వారా వారికి ఆర్థిక భారం తగ్గించడం మా ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు. స్టార్‌ ఆస్పత్రుల గ్రూప్‌ సీఈఓ డాక్టర్‌ రాహుల్‌ మెడక్కర్‌ మాట్లాడుతూ కుటుంబవిలువల ఆధారంగా పనిచేయడం స్టార్‌ ఆస్పత్రుల ప్రత్యేకత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు సీనియర్‌ సిటిజన్స్‌, వైద్య బృందం పాల్గొన్నారు.

వ్యర్థజలాల విడుదలతో అవస్థలు



జిన్నారం (పటాన్‌చెరు): భారీ వర్షాలకు జిన్నారం మున్సిపాలిటీలోని చెరువులు, కుంటలన్నీ నిండి జలకళను సంతరించుకున్నాయి. వర్షం మాటున గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి పారిశ్రామికవాడలోని పలు రసాయన పరిశ్రమలు వ్యర్థజలాలను విడుదల చేశారు. దీంతో చెరువులు, కుంటలన్నీ పచ్చటి రంగుతో కంపు కొడుతున్నాయి. నియోజకవర్గంలోని అతిపెద్ద చెరువు జిన్నారంలోని రాయిని చెరువు పూర్తిగా వ్యర్థాలతో నిండి అలుగు పారుతుంది. గడ్డపోతారం పట్టణ పరిధిలోని అయ్యమ్మ చెరువులో భారీగా వరదనీరు చేరడంతో ఆ నీరు తురుంకుంటలో విషజలాలు ఏరులై పారుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వ్యర్థజలాలు కుంటలు, కాల్వల్లో చేరడంతో మూగజీవులు తాగి మత్యువాత పడే ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది వ్యర్థజలాలు తాగి పదుల సంఖ్యలో మూగజీవులు మృత్యువాత పడ్డాయి. అధికారులు చర్యలు చేపట్టి వ్యర్థజలాల విడుదలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

బీఆర్‌ఎస్‌ శేరిలింగంపల్లి సీనియర్‌ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా



మాట్లాడుతున్న శేరిలింగంపల్లి సీనియర్‌ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా

రాయదుర్గం: బీఆర్‌ఎస్‌ శేరిలింగంపల్లి కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని బీఆర్‌ఎస్‌ శేరిలింగంపల్లి సీనియర్‌ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా సూచించారు. గచ్చిబౌలి డివిజన్‌ బీఆర్‌ఎస్‌ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఆయన గురువారం ఖాజాగూడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నందున దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. శేరిలింగంపల్లిలో నాయకులు మారినా కార్యకర్తలు, ఉద్యమకారులు ఇంకా పార్టీతోనే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఆత్మీయ సమావేశం ఆదివారం మియాపూర్‌లోని నరేన్‌ గార్డెన్స్‌లో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజమ్మ, దారుగుపల్లి నరేష్‌, సతీష్‌, అశోక్‌ యాదవ్‌, రమేష్‌గౌడ్‌, పరమేష్‌, శ్రీనివాస్‌, అలీమ్‌, నవాజ్‌, ఖాదర్‌ఖాన్‌, బాలమణి, అజీమ్‌ బాలరాజ్‌గౌడ్‌, అజయ్‌గౌడ్‌ మణితేజ, వినోద్‌కుమార్‌ పాల్గొన్నారు.

మాజీ మంత్రి సబితారెడ్డికి ఆహ్వానం

బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శేరిలింగంపల్లి సీనియర్‌ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు గురువారం కలిశారు. అనంతరం నగరంలోని ఆమె నివాసంలో కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ నెల 24వ తేదీన శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్‌ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, కేటీఆర్‌, కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొంటున్నారని చెప్పారు. ఆమెను సైతం ఆహ్వానించడంతో అందుకు ఆమె సమ్మతించారని నాయకులు తెలిపారు.

IN THE HIGH COURT OF ORISSA : CUTTACK
(NOTICE UNDER ORDER 5, RULE 20 (1-A) OF THE CODE OF CIVIL PROCEDURE, 1908)
(SA NO. 397 of 2000)

Akupalli Papamma .... **Appellant**
-Versus-
V. Rama Chandra Rao and others .... **Respondents**

To
1. V. Jamuna, aged about 45 years, W/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 6)
2. V. Atulya, aged about 22 years, D/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 7)
3. V. Vansi, aged about 18 years, S/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 8)
4. Vanimisetti Tirumala Swamy, aged about 40 years, S/o. Late Vanimisetti Subharao, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No.9)
5. Vanimisetti Subbaraya Venkata Prasad, aged about 34 years, S/o. V. Suryanarayan Murty, S.C.B. Medical College, Cuttack, Dist.- Cuttack. Respondent No. 10)

You the above named respondent take notice the appellant has preferred S.A. 397/2000 against you challenging the judgement and Decree dated 28.08.2000 and 07.09.2000 respectively passed in T.A No. 25 of 1993 by the Addl. District Judge, Jeypore reversing the Judgment dated 30.10.1992 and 13.11.1992 passed by learned Civil Judge (Sr. Divn.), Jeypore in T.S. No. 96/1985.

Through notice was sent to you in the above given address, the same returned unserved. AS the summons could not be served on you in ordinary way, you are, hereby directed through this general publication to appear before this Court in person or through counsel on 16.9.25 to show cause as to why the relief sought for in the memorandum of appeal shall not be granted.

Take further notice that, in case of default the case will be heard and decided in your absence in accordance with law.

Given under my hand and seal of this Court on the 13th day of August, 2025.

By order of the Court

Sd/-
Registrar (Judicial)

IN THE HIGH COURT OF ORISSA : CUTTACK
(NOTICE UNDER ORDER 5, RULE 20 (1-A) OF THE CODE OF CIVIL PROCEDURE, 1908)
(SA NO. 395 of 2000)

Akupalli Uma Maheswar Rao .... **Appellant**
-Versus-
V. Rama Chandra Rao and others .... **Respondents**

To
1. V. Jamuna, aged about 45 years, W/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 6)
2. V. Atulya, aged about 22 years, D/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 7)
3. V. Vansi, aged about 18 years, S/o. Late V. Shankara Narayan, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No. 8)
4. Vanimisetti Tirumala Swamy, aged about 40 years, S/o. Late Vanimisetti Subharao, resident of Karana Street, Jeypore, P.O./P.S.- Jeypore, Dist.- Koraput. (Respondent No.9)
5. Vanimisetti Subbaraya Venkata Prasad, aged about 34 years, S/o. V. Suryanarayan Murty, S.C.B. Medical College, Cuttack, Dist.- Cuttack. Respondent No. 10)

You the above named respondents take notice that the appellant has preferred S.A. 395/2000 against you challenging the judgement and Decree dated 28.08.2000 and 07.09.2000 respectively passed in T.A No. 23 of 1993 by the Addl. District Judge, Jeypore reversing the Judgment dated 30.10.1992 and 13.11.1992 passed by learned Civil Judge (Sr. Divn.), Jeypore in T.S. No. 98/1985.

Though notice was sent to you in the above given address, the same returned unserved. As the summons could not be served on you in ordinary way, you are hereby directed through this general publication to appear before this Court in person or through counsel on 2.9.25 to show cause as to why the relief sought for in the memorandum of appeal shall not be granted.

Take further notice that, in case of default the case will be heard and decided in your absence in accordance with law.

Given under my hand and seal of this Court on the 7th day of August, 2025.

By order of the Court

Sd/-
Registrar (Judicial)

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462